సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
శనివారం 16 డిసెంబర్ 2023 : పేజీలు 9

# హెచ్ఎండిఏలో బాధ్యతలు చేపట్టిన ఆమ్రపాలి

## జాయింట్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరణ



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి ) : హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్ మెంట్ అథారిటీ (హెచ్ఎండిఏ)లో జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్ గా ఆమ్రపాలి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. మిగతా 2లో

### మహాలక్ష్మి పథకంకోసం నియోజకవర్గానికి

# ప్రత్యేక అధికారుల నియామకానికి కసరత్తు

## జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃహైదరాబాద్ జిల్లాలో మహాలక్ష్మి పథకంకోసం ప్రతి నియోజకవర్గానికి ప్రత్యేక అధికారులను నియమించడం జరుగు తుందని హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఆర్డీవోలు,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, తహసిల్దార్లతో ఏర్పాటు చేసిన సమా వేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి మాట్లా డుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రతి మంగళ వారం,శుక్రవారం నిర్వహించే ప్రజా దర్బార్ కార్య క్రమాలకు అధికారుల టీమ్‌లను నియ మించాలని ఆయన సూచించారు. ల్యాండ్ బ్యాంక్ జాబితాలను సిద్ధం చేయాలని జిల్లాలోని తహసి ల్దార్లులను ఆయన ఆదేశించారు. కోర్టు కేసులను త్వరగా పూర్తి చేయాలని,ల్యాండ్ బ్యాంక్,కోర్టు కేసులకు సంబంధించి ఇంటిగ్రేటెడ్ కోర్టు కేసు మేనేజ్‌మెంట్ సిస్టంను అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ అధి కారులను సూచించారు. ఏలినేషన్ ప్రతిపాదనలు తయారుచేయాలని, మీ సేవలో మిగిలిఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని ఆయన చెప్పారు. ఆసరా పింఛన్లకు ఫోన్ నెంబర్,ఆధార్ నెంబర్, బ్యాంక్ ఖాతాలను అనుసంధానం చేయాలని, కళ్యా ణలక్ష్మి, షాదీ ముబారక్‌లను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్య క్రమంలో అదనపు కలెక్టర్ మధుసూదన్, డి.ఆర్. ఓ.వెంక టాచారి తోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.



### అభివృద్ధిలో దూసుకుపోతున్న

# చర్లపల్లి డివిజన్

## సీసీ రోడ్డు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే,కార్పొరేటర్



కాప్రా,మేజర్ న్యూస్:చర్లపల్లి డివిజన్ సాయి నగర్ లో 120 మీటర్ల సిసి రోడ్డుకు శుక్రవారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ లు శంకుస్థాపన చేశారు. మిగతా 2లో

# మురుగు కాలువల్లో సేవరేజ్ కలవకుండా చర్యలు తీసుకుంటాం

## - ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



హయత్ నగర్ మేజర్ న్యూస్:నాగోల్ డివిజన్ పరిధిలోని జైపురి కాలనీ సమీపంలో ఉన్న ఎస్టీపీ ప్లాంట్లో జరుగుతున్న మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని శుక్రవారం ఎల్బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పహాడిషరీఫ్ నుంచి ఉస్మానియా హాస్పిటల్ అక్కడ నుంచి ఇక్కడ వరకు సేవరేజ్ ఇక్కడికి తీసుకొచ్చే విధంగా చర్యలు తీసుకున్నామని, ఇక్కడ ఉత్పత్తి అయ్యే సేవరేజ్ మూసిలో కలవకుండా ట్రీట్మెంట్ ప్లాంట్ కు డైవర్ట్ చేసి అక్కడ ట్రీట్మెంట్ చేసి స్వచ్ఛమైన నీటిని మూసిలోకి వదలనున్నట్లు తెలిపారు.

మూసినది ప్రక్షాళనలో భాగంగా పనులు చేస్తున్నామని, రాబోయే రోజుల్లో మురికికాలువల్లో సేవరేజ్ కలవకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని మిగిలిన అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేస్తామని తెలిపారు. నియోజకవర్గ అభివృద్దే తన లక్ష్యమన్నారు.



## అంబేద్కర్ యువజన సంఘం వ్యవస్థాపకులు ఎం.ప్రేమ్‌కుమార్ చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించిన ఎం. సైదులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃప్రముఖ అంబేద్కర్‌వాది,దళిత ఉద్యమ నేత,అంబేద్కర్ యువజన సంఘం వ్యవస్థాపకులు,మాజీ అధ్యక్షులు దివంగత ఎం. ప్రేమ్‌కుమార్ సంస్మరణ సభ గురువారం రాత్రి నాంపల్లి పబ్లిక్ గార్డెన్‌లోని తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో వేడుకలు అఖిల భారత అంబేద్కర్ యువజన సంఘం,టి.ఎస్.,ఏ.పి. షెడ్యూల్డ్ క్యాస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌న్లు,ఎస్సీ,ఎస్టీ,బి.సి.,ముస్లీం,బుద్దిస్ట్ సంస్థల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సంస్మరణ సభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సమైక్యాంధ్రప్రదేశ్ రిటైర్డు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కాకి మాధవరావు పాల్గొని దివంగత నేత ఎం. ప్రేమ్‌కుమార్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి, అంబేద్కర్ యువజన సంఘంకు ఆయన అందించిన సేవల గురించి ప్రత్యేకంగా శ్లాఘించారు. ఈ కార్యక్రమంలో టి.ఎస్.సి.డబ్ల్యు.ఏ. అధ్యక్షురాలు అమృత,దళిత అవార్డు గ్రహీత జె.బి. రాజు, రిటైర్డు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికాకి మాధవరావు,తెలంగాణ షెడ్యూల్డ్ క్యాస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. సైదులులు ప్రసంగిస్తూ ఎం. ప్రేమ్‌కుమార్ మరణంవల్ల దళిత వర్గం ఓ గొప్ప నాయకుడిని కోల్పోయిందని,ఆయన లేనిలోటు ఎంతో తీర్చలేనిదని,ఆయన ఆశయ సాధనకు తమవంతు కృషి చేయవల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఎక్స్ సి.ఈ.సి.సభ్యులు పద్మారావు,శంకర్,యాదగిరి,అఖిల భారత అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు,చైర్మన్,కో-ఆర్డినేటర్ వరుణ్‌కుమార్, వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజలో పాల్గొన్న ఉప్పల శ్రీనివాస్ గుప్త

హయత్నగర్ మేజర్ న్యూస్ ; ఎల్బీనగర్ నియోజకవర్గం నాగోల్ డివిజన్లోని సాయి నగర్ కాలనీలో అయ్యప్ప స్వామి మహా పడిపూజకు హాజరైన ఏపీ టూరిజం శాఖ చైర్పర్సన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అయ్యప్ప స్వాములకు పడిపూజ కార్యక్రమం తెలంగాణ టూరిజం శాఖ చైర్పర్సన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ నియమనిష్ఠలతో 45 డేస్ నియమాలతో ప్రతిరోజు ఉదయాన్నే స్నానం చేసి అయ్యప్ప భక్తిశ్రద్ధలతో వ్యవహరిస్తున్న ప్రతి అయ్యప్ప స్వామి భక్తులకు నా హృాఎదయపూర్వక తెలంగాణ టూరిజం శాఖ తరవున శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఇలాయిపల్లి కిరణ్ . పిల్లాయిపల్లి. నర్సింగరావు .దళిత సంఘం. నాయకులు అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు



## బల్దియా ఆదాయానికి తూట్లు పొడుస్తున్న బల్దియా-స్థానిక ప్రజాప్రతినిధులు-సంఘ సేవకురాలు సి.ఆర్. స్వరూపారాణి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃగ్రేటర్ హైదరాబాద్‌లో బల్దియా ఆదాయానికి కొందరు స్థానిక ప్రజాప్రతినిధులు,బల్దియా అధికారులు తూట్లు పొడుస్తు, అడ్డగోలుగా సంపాదించు కోవడ మేగాక, భవన నిర్మాణదారులను బ్లాక్ మెయిల్ చేసి,వారివద్దనుంచి అందినకాడికి దండుకుంటున్నారని, బి.ఆర్. ఎస్.ప్రభుత్వంలో మున్సిపల్ శాఖ మంత్రిగా పనిచేసిన కె.టి.ఆర్. ఈ శాఖలో జరుగుతున్న అవినీతి, అక్రమాలతోపాటు,భవన నిర్మాణదారులు పడుతున్న ఇబ్బందులను పట్టించుకోకపోవడంవల్లనే,స్థానిక ప్రజాప్రతినిధులు,కొన్ని సంస్థల ప్రతినిధులు,ఇతర పార్టీలకు చెందిన కొందరు నేతలు దర్జాగా అక్రమ దందాను కొనసాగిస్తున్నారని ప్రముఖ మహిళా సంఘ సేవకురాలు సి.ఆర్. స్వరూపారాణి ఆరోపించారు. శుక్రవారం విజయనగర్‌కాలనీలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సి.ఆర్.స్వరూపారాణి మాట్లాడుతూ కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల పథకంను విజయవంతంగా నడపాలంటే,రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్‌రెడ్డి జి.హెచ్.ఎం.సి.తోపాటు రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీల్లో ,రాష్ట్ర ప్రభుత్వానికి న్యాయంగా రావల్సిన ఆదాయాన్ని ఏంతమేరకు గండిపడుతుందో పూర్తి విచారణను చేపట్టాలన్నారు. మున్సిపల్ చట్టంలో అదనపు భవన నిర్మాణాలు చేపట్టాలంటే, అందుకు ఎన్నో కండిషన్లు పెట్టడంతో, భవన నిర్మాణదారులు గత్యంతరంలేక,అక్రమంగా భవన నిర్మాణాలను నిర్మించేదిశవైపుకు మొగ్గుచూపుతున్నారని,వీరి బలహీనతను క్యాష్ చేసుకుంటున్న స్థానిక ప్రజాప్రతినిధుల అనుచరులు,కార్పొరేటర్ల అనుచరులు,బి.ఆర్.ఎస్..బి.జె.పి.,మజ్లీస్ పార్టీలకు చెందిన కొందరు నేతలు భవన నిర్మాణ దారులనుంచి అడ్డగోలుగా డబ్బులు వసూలు చేసుకుంటూ జల్సా జీవితాన్ని గడుపుతున్నారని, రాజకీయాల్లోకూడ తమ సత్తాను చూపుతున్నారని ఆమె ఆరోపించారు. ఏవరైన భవన నిర్మాణదారులు స్థానిక ప్రజాప్రతినిధులు అడిగినంత డబ్బులు ఇవ్వకపోతే,వారి మాట వినకపోతే,వెంటనే టౌన్ ప్లానింగ్ అధికారులమీద వత్తిడి తీసుకువచ్చి,భవన నిర్మాణదారులను నోటీసులతో భయపెట్టిస్తున్నారని,ఇదేక్కడి న్యాయమని ఆమె ప్రశ్నించారు. బి.ఆర్.ఎస్. పాలనలో చాలా మంది స్థానిక నేతలు,స్థానిక ప్రజా ప్రతినిధులు,కార్పొరేటర్లు విచ్చలవిడిగా తమ ప్రాంతాల్లో భవన నిర్మాణదారులను ముప్పూతిప్పలకు గురిచేసి వారివద్దనుంచి అందినంతమేరకు డబ్బులు దండుకుంటున్నారని ఆమె తెలిపారు. బి.ఆర్.ఎస్.ప్రభుత్వ హాయంలో గ్రేటర్‌తోపాటు రాష్ట్రంలోని మున్సిపాలిటీల్లో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చి,భవన నిర్మాణదారులనుంచి విచ్చలవిడిగా డబ్బులు వసూలు చేసుకున్నారని ఆమె చెప్పారు. రాష్ట్రంలో కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం భవన నిర్మాణదారులు ఏదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించి, ఏలాంటి షరతులు లేకుండా స్థలాన్నిబట్టి,అదనపు అంతస్థుల భవన నిర్మాణానికి న్యాయబద్ధంగా ధరను నిర్ణయించి,భవన నిర్మాణదారులకు వెంటనే అనుమతులు ఇస్తే, బల్దియాకు,మున్సిపల్ శాఖకు పుష్కలంగా రాబడి వస్తోందని, ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని ఆమె కోరారు.

# అభివృద్ధిలో దూసుకుపోతున్న చర్లపల్లి డివిజన్

**మొదటిపేజీ తరువాయి...** అనంతరం వారు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న అరకొర పనులను కూడా వేగంగా పూర్తి చేసి ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఆధికారులు,సిబ్బంది ఏ ఈ స్వరూప గారు వర్క్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్,డివిజన్ నాయకులు,కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# హెచ్ఎండిఏలో బాధ్యతలు చేపట్టిన ఆమ్రపాలి

**మొదటిపేజీ తరువాయి...**

హెచ్ఎండిఏ కార్యదర్శి చంద్రయ్య, చీఫ్ ఇంజనీర్ బిఎల్ఎన్ రెడ్డి, అర్బన్ ఫారెస్ట్ డైరెక్టర్ డాక్టర్ బి. ప్రభాకర్ ఐఎఫ్ఎస్, ఎస్టేట్ ఆఫీసర్ కిషన్ రావు, ప్లానింగ్ డైరెక్టర్లు విద్యాధర్, శ్రీనివాస్, లీగల్ స్పెషలిస్ట్ యశస్వి సింగ్ లతో పాటు హెచ్ఎండిఏ అధికారులు, సిబ్బంది జాయింట్ కమిషనర్ ఆమ్రపాలిని కలసి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె హెచ్ఎండిఏ ఉద్యోగుల సహకారంతో మరిన్ని కొత్త ప్రాజెక్టులు, అభివృాఎద్ధి కార్యక్రమాలు చేసే అవకాశం ప్రభుత్వం తనకు కల్పించిందని అన్నారు.తదుపరి మూసి రివర్ ఫ్రంట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ (ఎండి)గా ఆమ్రపాలి బాధ్యతలు చేపట్టి కార్పొరేషన్ అధికారులతో ఇంటరాక్ట్ అయ్యారు.

## ప్రభుత్వ ఎం.ఎన్.జె.క్యాన్సర్ ఆసుపత్రిలో రోగుల సహాయకులకు అన్నదానం చేసిన ముజీబ్‌హుస్సేనీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃటి.ఎన్.జి.ఓ.హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు,అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డా. సయ్యద్ మాజీదుల్లా హుస్సేనీ (ముజీబ్) ఆధ్వర్యంలో రెడ్‌హిల్స్‌లోని ప్రభుత్వ ఎం.ఎన్.జె. క్యాన్సర్ ఆసుపత్రి ప్రాంగణంలో సుమారు 500 మంది నిరుపేద రోగుల సహాయకులకు పరిశుభ్రమైన మాంసహార భోజనాన్ని పంపిణీ చేశారు. అనంతరం ముజీబ్‌హుస్సేనీ మాట్లాడుతూ స్వర్గీయులైన తన తల్లిదండ్రుల పేరుమీద ట్రస్టను నిర్వహిస్తూ,వారి ఆశీర్వంతో తన కుటుంబ సభ్యుల సంపూర్ణ మద్ధతుతో సర్వ శక్తిమంతుడు,తనను ప్రతి సామాజీక కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేసుకున్నందుకు శిరస్సువంచి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ముజీబ్‌హుస్సేనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్. రాజ్‌కుమార్,సభ్యులు కె.శ్రీనివాస్, ఖాలీద్,వైదిక్, బి.శంకర్, శ్రీధర్‌నాయుడు,ముఖీం,సుపత్రి యూనిట్ కోశాధికారి చంద్రశేఖర్, ఈ.ఎస్.ఐ.రాజ్‌కుమార్, జిల్లా ఏ.పి.ఆర్.ఓ. మహ్మద్ వహీద్,ముస్తఫా షరీఫ్,హబీబ్ ఛావూష్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు వ్యక్తిగత సంరక్షణ కిట్లు పంపిణీ



హయత్ నగర్ మేజర్ న్యూస్:మాన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని శ్రీ రామ్ నగర్ కాలనీ కార్పొరేటర్ కార్యాలయంతో జీహెచ్ ఎంసీ పారిశుధ్య కార్మికులకు వ్యక్తిగత సంరక్షణ పరికరాల కిట్లను జీహెచ్ ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పారిశుధ్య సిబ్బందికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సీజనల్ వ్యాధులు రాకుండా మన ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచే విషయంలో ప్రధాన భూమికను పారిశుధ్య కార్మికులు పోషిస్తారని, వారి ఆరోగ్య పరిరక్షణనే ధ్యేయంగా ఆరోగ్య సంరక్షణ కొరకు పరికరాల కిట్లను పంపిణీ చేయడం సంతోషం వ్యక్తం చేశారు. డివిజన్లో పారిశుధ్య కార్మికులు తమ విధులను నిర్వహించడంలో నిర్లక్ష్యం వహించకూడదని మీకు ఏ సమస్య వచ్చిన తన దృాఎష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జవాన్ శ్రీనివాస్ రావు, నాయకులు పాతూరి శ్రీధర్ గౌడ్, మునగాల హరీశ్ రెడ్డి, సౌరాల నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## అసెంబ్లీ స్పీకర్‌గా ఎన్నికైన గడ్డం ప్రసాద్‌కుమార్‌ను సత్కరించిన పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అసెంబ్లీ స్పీకర్‌గా ఏన్నికైన గడ్డం ప్రసాద్‌కుమార్‌ను శుక్రవారం ఏమ్మెల్యే క్వార్టర్స్‌లో లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ ట్రస్టీ రిధేష్ జాగిర్దార్,మార్వాడి శిక్షా సమితి కార్యదర్శి ఎస్.బి. కాబ్రా,జైన్,ఓల్డ్ టెంపుల్స్ రెనోవేషన్ ట్రస్ట్ చైర్మన్ ఆర్.కె.జైన్‌లు ప్రత్యేకంగాకల్సి శాలువాకప్పి ఘనంగా సత్కరించి, శుభకాంక్షలు తెలియజేశారు.

# కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు సలహా మండలి సభ్యులుగా సిహెచ్.వి.ఆర్.కె మూర్తి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు హైదరాబాద్ ప్రాంత సలహా మండలి సభ్యులుగా ప్రముఖ సామాజిక, ఆధ్యాత్మిక వేత్త, మానవతా వాది, వనస్థలిపురం భక్త సమాజం వ్యవస్థాపక అధ్యక్షులు, ఎన్జీఓస్‌కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, బ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులుగా కొనసాగుతున్న సిహెచ్.వి.ఆర్.కె మూర్తి నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్ర సమాచార ప్రసార శాఖ ఒక ప్రకటనలో తెలియజేసింది. ప్రస్తుతం వనస్థలిపురం భక్త సమాజం అధ్యోక్షులుగా వారు జంట నగరాల్లో అనేక ఆధ్యాత్మక సేవా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు గో సేవా కార్యక్రమాలు, ప్రత్యేకంగా ఆధ్యాత్మిక టూర్లు నిర్వహిస్తు సమాజంలో ఆధ్యాత్మికతను పెంచడంలో తన వంతు కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా సిహెచ్.వి.ఆర్.కె మూర్తి మాట్లాడుతూ సమాజ హితం కోరుతు తన వంతు సేవా కార్యక్రమాలు, ఆద్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న తన సేవలను గుర్తించి తనను కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు ప్రాంతీయ సలహా మండలి సభ్యులుగా నియమించినందుకు పదవికి వన్నె తెచ్చే విధంగా కృషి చేస్తానన్నారు. సమాజంలోని చలన చిత్రాలు, ఇతర మాధ్యమాలలో వచ్చే అసభ్యకర దృశ్యాల నియంత్రణకు కృషి చేస్తానని పేర్కొన్నారు. తనపై నమ్మకంతో తనను కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు ప్రాంతీయ సలహా మండలి సభ్యులుగా నియమించిన సలహా మండలి ప్రాంతీయ పెద్దలు, సభ్యులకు మూర్తి కృతజ్ఞతలు తెలియజేశారు.

## మధు యాష్కి పుట్టిన రోజు సందర్భంగా దుప్పట్లు పంపిణీ



వనస్థలిపురం, మేజర్‌న్యూస్ః టి. పిసిసి ప్రచార కమిటి చైర్మన్ మధు యాష్కి గౌడ్ పుట్టిన రోజును పురస్కరించుకొని బిఎన్‌రెడ్డినగర్, వనస్థలిపురం డివిజన్ల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు మకుటం సదాశివుడు, కుట్ల నర్సింహ్మయాదవ్ ల ఆధ్వర్యంలో శుక్రవారం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఖదీర్, భాషా, నరేష్, శ్రీను, నరసింహ, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ను శుక్రవారం సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారవు శ్రీనివాస్ రెడ్డి లు కలిశారు. . అనంతరం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఐటీ శాఖ కేటీఆర్, ఎమ్మెల్సీ కవితను కలవడం జరిగింది.

## టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్‌కు జన్మదిన శుభాకాంక్షలు



హయత్ నగర్ మేజర్ న్యూస్:టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కి గౌడ్ జన్మదిన సందర్భంగా బంజారాహిల్స్లోని ఆయన నివాసంలో మధు యాష్కి గౌడ్ను పలువురు నాయకులు కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్చాన్ని అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం టిపిసిసి ప్రచార కమిటీ కో కన్వీనర్ వజీర్ ప్రకాష్ గౌడ్ తిరుమల తిరుపతి దేవస్థానం వారి నూతన సంవత్సర డైరీని, డిజిటల్ క్యాలెండర్ను అందించారు. ఆయనతోపాటు కాంగ్రెస్ నాయకులు చావా సత్య నాగ దుర్గాప్రసాద్, దుడ్డు సుబ్రహ్మణ్యం ఉన్నారు.

# ఎమ్మెస్పీ హైదరాబాద్ జిల్లా కో ఇంచార్జిగా డప్పు మల్లికార్జున్ మాదిగ నియామకం



సీతాఫలమండి, మేజర్ న్యూస్: ఎమ్మెస్పీ ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ గత దశాబ్దకాలంగా పనిచేస్తున్న డప్పు మల్లికార్జున్ మాదిగను ఎంఎస్పీ హైదరాబాద్ జిల్లా కో ఇంచార్జిగా నియమిస్తూ ఎమ్మార్పీఎస్ మందకృష్ణ మాదిగ ఉత్తర్వులు జారీచేసారు. ఉత్తరువు పత్రాన్ని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ ఈ రోజు పార్సిగుట్ట జాతీయ కార్యాలయంలో జరిగిన జిల్లా సమావేశంలో అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కృష్ణ మాదిగ నాయకత్వంలో క్రమశిక్షణ కలిగిన ఉద్యమ నాయకుడిగా, నిబద్ధత, నిజాయితీ, అంకిత భావంతో ఇచ్చిన ఉద్యమ కార్యాచరణను క్షేత్ర స్థాయిలో పనిచేస్తూ శ్రమించాడని, డివిజన్ ప్రచార కార్యదర్శిగా ప్రస్థానాన్ని మొదలుపెట్టి జిల్లా ప్రచార కార్యదర్శి, డివిజన్ అధ్యక్షులుగా, డివిజన్ ఇంచార్జిగా, జిల్లా ప్రచార కార్యదర్శిగా, సికింద్రాబాద్ నియోజకవర్గ కో ఆర్డినేటర్గా పనిచేసిన తన సేవలను గుర్తించి జిల్లా కో ఇంచార్జిగా నియమించడం జరిగిందని తెలిపారు. సందర్భంగా డప్పు మల్లికార్జున్ మాదిగ మాట్లాడుతూ.. నాపై నమ్మకం ఉంచి ఇట్టి బాధ్యతలు అప్పగించిన మందకృష్ణ మాదిగకు ధన్యవాదాలు తెలియజేశారు. నియామక పత్రం అందజేసిన ఎమార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ, ఎంఎస్ఎఫ్ తెలంగాణ అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగకు, జిల్లా కో ఆర్డినేటర్ విఎస్ రాజు మాదిగకు జిల్లా ఇంచార్జి టివి నరసింహ మాదిగకే కృతజ్ఞతలు తెలిపారు.

# భక్తితో ఒక ముడి, శ్రద్ధతో మరోముడి వేసేదే ఇరుముడి : ఎమ్మెల్యే వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ : అయ్యప్ప దీక్ష భక్తితో ఒక ముడి, శ్రద్ధతో మరోముడి వేసేదే ఇరుముడి అని, మాట జారకుండా మాటిమాటికీ అయ్యప్పను తలచుకోవడం, శత్రువులోనూ స్వామిని దర్శించే గొప్ప గుణం, మండల దీక్షతో మనసును పునీతం చేసుకునే క్రతువే ఈ అయ్యప్ప దీక్ష అని ఎమ్మెల్యే కేపీ. వివేకానంద అన్నారు. శుక్రవారం 132- జీడిమెట్ల డివిజన్ రుక్మిణి ఎస్టేట్స్ లో గురు స్వామి శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ హరిహర సుతుడు ఆ అయ్యప్పను పూజించడం ద్వారా అష్టైశ్వర్యాలు, మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. ఈ మహా పడిపూజ కార్యక్రమంలో పోచమ్మ గుడి టెంపుల్ ఇంచార్జ్ ప్రభాకర్ ముద్దాపురం, గజా గురుస్వామి, ప్రవీణ్ గురు స్వామి, దుర్గారావు గురుస్వామి, మణికంఠ, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉయ్యాల వేడుకల్లో పాల్గొన్న శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ :కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపాలిటీ పరిధి మల్లంపెట్ లో శుక్రవారం మల్లంపెట్ నివాసులు గండిగూడెం గోపాల్ మనుమరాలు ఉయ్యాల వేడుకల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అనంత స్వామి, 24వ వార్డు ప్రెసిడెంట్ రమేష్, నాయకులు శ్రీను, కోటేశ్, ప్రశాంత్, రాము, కుమార్, అరుణ్, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## సీతక్కకు అభినందనల వెల్లువ



కొంపల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ పంచాయతీరాజ్, గ్రామీణాభివృఎద్ధి, మహిళా సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సీతక్కను శుక్రవారం సచివాలయంలో డప్పు నరేందర్, జి.శివ కుమార్,వినోద్ సాయి, మహేష్ లు మర్యాదపూర్వాంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ములుగు నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆమె ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారు. కరోనా కష్ట కాలంలో తను ఒక్కత్తే బయటకు వచ్చి విశిష్టమైన సేవలు అందించారని తెలిపారు.

# హైదరాబాద్ హైటెక్స్‌లో కిడ్స్ ఫెయిర్ 2023 డిసెంబర్ 22 నుండి 24 వరకు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: హైటెక్స్‌లో డిసెంబర్ 22 నుండి 24 వరకు మూడు రోజుల పాటు హైటెక్స్‌లో సిరీస్‌లో 16వ ఎడిషన్, హైదరాబాద్ కిడ్స్ ఫెయిర్ 2023ని నిర్వహించనుంది. హైదరాబాద్ కిడ్స్ ఫెయిర్ హైటెక్స్‌లో నిర్వహించే వార్షిక ఫ్లాగ్‌షిప్ 2 (బిజినెస్ టు కస్టమర్) ఈవెంట్, ఇది అనేక రకాల పిల్లల ఉత్పత్తులు, సేవలను ప్రదర్శించడానికి అంకితం చేయబడింది, కుటుంబాలు, పాఠశాలలు, అన్ని వయస్సుల పిల్లలకు సమగ్ర అనుభవాన్ని అందిస్తుంది. విలేఖరుల సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడిస్తూ, హైటెక్స్ బిజినెస్ హెడ్ శ్రీకాంత్ టిజి మాట్లాడుతూ, విద్య, జీవనశైలి, పోషకాహారం మరియు అభిరుచులు అనే నాలుగు కీలక విభాగాలలో ఉత్పత్తులు, సేవల యొక్క శక్తివంతమైన ప్రదర్శనగా ఉంటుందని హామీ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ ఈవెంట్ బాల్య వేడుకగా ఉండబోతోంది, తప్పక సందర్శించగలిగినది అన్నారు ఆయన.1300 చదరపు మీటర్ల విస్తీర్ణంలో 100కు పైగా ఎగ్జిబిటర్లు తమ ఉత్పత్తులు, సేవలను ప్రదర్శిస్తారు. దీనిని 22వ తేదీ ఉదయం పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, అరవింద్ కుమార్ ఐఏఎస్ లాంఛనంగా ప్రారంభిస్తారు. దాదాపు 25000 సందర్శకులు సందర్శించనున్నారని అంచనా. హైదరాబాద్ కిడ్స్ ఫెయిర్ మన సమాజంలోని పిల్లలలో సృజనాత్మకత, సానుకూల ఆలోచన, ఆరోగ్యకరమైన పెరుగుదల, శారీరక శ్రమ, క్రీడలు, ఆత్మగౌరవం, విశ్వాసాన్ని ప్రోత్సహిస్తుంది. అలా చేయడానికి, ఇది తన కార్యకలాపాలన్నింటినీ ఒకే చుట్టూ కేంద్రీకరించింది. ఇది చిన్ననాటి ఆనందం, ఉత్సుకత యొక్క సారాంశాన్ని ఆకృతి చేసే స్పష్టమైన వేడుక అని శ్రీకాంత్ పేర్కొన్నాడు. పిల్లలను ఆకట్టుకునే గేమ్లు, ఇంటరాక్టివ్ వర్క్‌షాప్‌లు ఉత్సాహభరితమైన కళలు క్రాఫ్ట్‌లు ఉత్సాహభరితమైన పోటీలు, ఉల్లాసమైన రోల్-ప్లేలు, శ్రావ్యమైన ట్యూన్లు, షాపింగ్ అడ్వెంచర్లు, సరదా రైడ్లలో పిల్లలను నిమగ్నం చేయడం ఖాయం- పిల్లల కోసం నిజమైన క్రిస్మస్, ఆనంద నిధితో నిండి ఉంటుంది అని శ్రీకాంత్ తెలిపారు.ఈ సంవత్సరం హైలైట్, బియాండ్ ది బెల్ ప్రోగ్రాం అనే వినూత్న చొరవ, పిల్లల జీవితాలను సుసంపన్నం చేయడానికి రూపొందించిన పాఠశాల అనంతర కార్యకలాపాల యొక్క విభిన్న శ్రేణిని అందించే సమగ్ర చొరవ అని శ్రీకాంత్ జోడించారు. కిడ్స్ రన్ బై హైదరాబాద్ రన్నర్స్ నుండి హోలీ జాలీ డ్రైవింగ్ ట్రాక్ వరకు, సూపర్ స్టార్ కిడ్స్ ఫ్యాషన్ ద్వారా ఫ్యాషన్ షో, గేమ్ పాయింట్ ద్వారా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్, లీప్ రోబోటిక్స్ ద్వారా రోబోటిక్స్ వర్క్‌షాప్, స్కూల్ మ్యూజిక్ బ్యాండ్ ద్వారా ప్రత్యక్ష ప్రదర్శన, శృతి హాసిని కచేరీ, 16 ఏళ్ల సంగీతకారిణి పిల్లలకు చక్కటి, వినోదభరితమైన అనుభవాన్ని అందిస్తాడు. దాదాపు 6 నుంచి 7 స్కూల్ బ్యాండ్లు దీనిని వేదికగా చేసుకుని ప్రదర్శన ఇవ్వనున్నాయి. పిల్లల పరుగులో 1200 మంది పిల్లలు పాల్గొంటారు. పిల్లలతో పాటు తల్లిదండ్రులు కూడా పరుగెత్తవచ్చు.

# పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యంగా ఉండాలి



## -కాలనీలను పరిశుభ్రంగా ఉంచాలి

## -బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃనిత్యం కాలనీల పరిశుభ్రతకు పని చేసే పారిశుద్య కార్మికులు ఆరోగ్యంగా ఉండాలని తద్వారా కాలనీలను పరిశుభ్రంగా ఉంచాలని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి సూచించార. బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సచివాలయనగర్ వార్డ్ కార్యాలయంలో పారిశుద్య కార్మికులకు వారి ఆరోగ్యాలు కాపాడుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న మాస్కులు, శానిటైజర్స్, సబ్బులు, కోకొనట్ ఆయిల్ తదితర సామాగ్రితో కూడిన కిట్లను శుక్రవారం కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ విధి నిర్వహణలోఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, పవన్‌రెడ్డి, ఎస్ఎఫ్ఎలు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి మరింత కృషి

## ఎమ్మెల్యే కేపీ. వివేకానంద







కుత్బుల్లాపూర్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకంతో వమ్ము చేయకుండా నియోజకవర్గ అభివృాఎద్ధికి మరింత కృాఎషి చేస్తానని, ఎల్లవేళలా వారికి అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృాఎషి చేస్తానని ఎమ్మెల్యే కేపీ. వివేకానంద పేర్కొన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, అభిమానులు, సంక్షేమ సంఘం సభ్యులు, కార్యకర్తలు ఎమ్మెల్యే కేపీ వివేకానందని కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజల ఆశీర్వాదాలు, సంపూర్ణ మద్దతుతో ఇంతటి అఖండ విజయం లభించిందన్నారు. రానున్న ఐదేళ్లలో నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృాఎద్ధి చేసి రాష్ట్రంలోనే కుత్బుల్లాపూర్ ను ప్రత్యేక అభివృాఎద్ధి చెందిన నియోజకవర్గంగా ప్రథమ స్థానంలో నిలువుతామన్నారు.

# ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయం

## మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రజల ఆరోగ్యాన్ని దృాఎష్టిలో పెట్టుకొని వారి కోసమే ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాజీవ్ గాంధీ నగర్ యువకులు, సభ్యులు ఆగం పాండు ముదిరాజ్ ఆధ్వర్యంలో మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డిలను ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఈనెల 17న రాజీవ్ గాంధీ నగర్ లో వాసవి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అండ్ రేహాబిలేషన్ సెంటర్ వారి ఆధ్వర్యంలో ఫ్రీ మెడికల్ క్యాంప్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరు కావాలని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్యాంప్ ఆర్గనైజర్ డా.జల్లురి పవన్ కుమార్ ఎంబీబీఎస్, ఎన్ఎంసి బిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ ప్రవీణ్, యువ నాయకులు ప్రవీణ్, సాయి, రాజు, తేజ, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ :కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపాలిటీ పరిధి బహదూర్ పల్లిలోని మేకల వెంకటేష్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం బహదూర్ పల్లీ నివాసులు ఎల్లుగారి యాదయ్య కుమార్తె వివాహ వేడుకల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేటర్ మేకల వెంకటేష్, కౌన్సిలర్లు ఎల్లుగారి సత్యనారాయణ, భారత్ కుమార్, సీనియర్ నాయకులు సగ్గిడి శ్రీనివాస్, మునిసిపల్ యూత్ అధ్యక్షులు మైసిగారి శ్రీకాంత్, నాయకులు శ్రావణ్, శ్రీనివాస్, జనార్ధన్, మల్లేష్, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు శుభాకాంక్షలు తెలిపిన చిట్టాల సత్తిబాబు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :ముచ్చటగా మూడోసారి కూకట్ పల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా మాధవరం కృాఎష్ణారావు గెలుపొందిన సందర్భంగా శుక్రవారం కెపిహెచ్బి డివిజన్ టిఆర్ఎస్ పార్టీ బిజినెస్ సెల్ అధ్యక్షుడు చిట్టాల సత్యబాబు, జనరల్ సెక్రెటరీ సత్యనారాయణ ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చిట్టాల సత్తిబాబు మాట్లాడుతూ కూకట్ పల్లి అభివృాఎద్ధి ప్రదాత, పేద ప్రజల ఉన్నతి కోసం అనునిత్యం శ్రమించే మాధవరం కృాఎష్ణారావు కూకట్ పల్లి నియోజకవర్గంలో తనకు తిరుగులేదని మరోసారి నిరూపించి మూడోసారి కూడా ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలుపొందడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఆయన ఇంకా ఎన్నో ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు ఎంతో సేవ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.

# రాడిసన్ హెూటల్‌లో మిల్లెట్ క్రిస్మస్ చెట్టు ఆవిష్కరణ



గచ్చిబౌలి, మేజర్ న్యూస్ : అంతర్జాతీయ మిల్లెట్స్ సంవత్సరం 2023 సందర్భంగా పూర్తిగా మిల్లెట్‌తో రూపొందించిన ప్రత్యేకమైన పోషకాహార స్ఫూర్తితో క్రిస్మస్ చెట్టును రాడిసన్ హైదరాబాద్ ఆవిష్కరించింది. ఈ సీజన్ లైవ్ కరోల్, మెలోడీస్ గానంతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి, కలకాలం శ్రావ్యంగా నింపాయి. ఆరోగ్యాన్ని ప్రోత్సహించడంలో మిల్లెట్ల ప్రపంచ ప్రాముఖ్యతను గుర్తించడంలో మా అంకితభావానికి అనుగుణంగా, రాడిసన్ హైదరాబాద్ గ్లూటెన్-రహిత, అధిక పోషకాలు కలిగిన మిల్లెట్ గింజల నుండి ప్రత్యేకంగా రూపొందించిన అసాధారణమైన క్రిస్మస్ చెట్టును అందజేస్తుంది. హాలిడే సీజన్ స్ఫూర్తిని ఆలింగనం చేసుకుంటూ, రాడిసన్ హైదరాబాద్ యొక్క మిల్లెట్ క్రిస్మస్ ట్రీ కేవలం కళాత్మక అద్భుతం కాదు, ఆరోగ్యం మరియు స్థిరత్వాన్ని ప్రోత్సహించడంలో మా విలువలకు ఇది నిదర్శనం. అద్భుతమైన మరియు తినదగిన మిల్లెట్స్ తో అలంకరించబడి, మా ప్రతిభావంతులైన బృాఎందంచే చక్కగా చేతితో తయారు చేయబడింది.

# నానీల సుగంధాన్ని మోసుకొచ్చిన 'ఆది' కవిత్వం!



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః నానీల సుగంధాన్ని తాజాగా మోసుకొచ్చాడు డా.గిన్నారపు ఆదినారాయణ.తొలి కవితా సంకలనం ఇది.సుమారు 100పేజీల్లో పేజీకి మూడు చొప్పున నానీలు ఉన్నా 50కి పైగా గుర్తుంచుకునేనానీలు ఈపుస్తకంలో ఉన్నాయి.కరోనా,రైతు, ఉపాధ్యయవృత్తి, మానవసంబంధాలు ,కుటుంబజీవనం పైనే కాక కవిత్వంపై కూడా కవిత్వం ఉండటం విశేషం.కవిత్వం / గోడగడిమారం/అది నిద్రపోదు/నన్ను నిద్రపోనివ్వదు (పే27), సాహిత్యం/ప్రతిబింబిం/మన ముఖాన్ని/మనకే అద్దంలో చూపిస్తుంది(పే28),ఆనీడ /నా వెంటే వస్తుంది/నాప్రతిభను తొక్కేసే/కుల రక్కసి(పే43),అందరి చేతుల్లో / సెల్‌ఫోన్‌లు/పెద్ద బాలశిక్షె/వెలుగుతే బావుండు(పే59),చీకటి /అందర్నీ నిద్రపుచ్చుతుంది/కవిత్వం /చీకటిని మేల్కొల్పుతుంది(పే80),ప్రతి నాన్న/ పిల్లలకు తండ్రే కాదు/ తెరిచుంచినగ్రంథాలయం!(పే111)..సహృదయత,మానవీయత ఆదినారాయణ కవిత్వంలో తొణికిసలాడుతుంది.యూనివర్సిటీ కాలేజీఆఫ్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ కళాశాల,సికింద్రాబాద్(ఓయూ)లో తెలుగు అధ్యాయపకునిగా ఆదినారాయణ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.వెంకట్రావుపల్లి,(జయశంకర్ భూపాలపల్లి జిల్లా )కవి స్వగ్రామం.ఇనాక్ ఆదిఆంధ్రుడు కావ్యంపై ఎంఫిల్, దళిత సాహిత్యంలో ఆత్మకథలు అంశంపై పీహెచ్‌డీ చేసారు ఈ కవి.

# ఎమ్మెల్యే కూనంనేనిని సన్మానించిన అభ్యుదయ రచయితల సంఘం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్రంలో అభ్యుదయ భావాలూ, ప్రజా సాహిత్య వ్యాప్తికి కవులు, రచయితలు కృషి చేసి సమాజ ప్రగతికి దోహద పడాలని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు కోరారు. సామాజిక వ్యవస్థను జాగృతం చేసిన చరిత్ర 'అరసం' కు ఉందని తెలిపారు. హైదరాబాద్, హిమాయత్ నగర్, మఖ్దూమ్ భవన్ లో శుక్రవారం తెలంగాణ అభ్యుదయ రచయితల సంఘం ఇటీవలే ఎమ్మెల్యే గా ఎన్నికైన కూనంనేని సాంబశివ రావు సన్మాన సభ నిర్వహించింది. ఈ సభకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు డా. పల్లేరు వీరాస్వామి అధ్యక్షత వహించగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపోలు సుదర్శన్ స్వాగతం పలికారు. రాష్ట్రంలోని నలుమూలలనుండి కవులు, రచయితలు ఈ సభకు హాజరైయ్యారు. ఈ సందర్భంగా డా. పల్లేరు వీరాస్వామి, రాపోలు సుదర్శన్, సంఘం ఉపాధ్యక్షులు బొమ్మగాని నాగభూషణం, నిధి, కార్యనిర్వాహక కార్యదర్శి కెవిఎల్, కార్యదర్శులు డి. కమల రెడ్డి, మద్దిలేటి, కార్యనిర్వాహక సభ్యులు జి. చంద్రమోహన్ గౌడ్, వై. పాండురంగ రెడ్డి, అటుకుల రాజు, బి. మహేందర్ గౌడ్ తదితరులు కూనంనేని సాంబశివ రావు కు శాలువా, గజమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం కూనంనేని సాంబశివ రావు మాట్లాడుతూ బీజేపీ తన మతతత్వ విష రాజకీయాలతో భారతదేశాన్ని చీకటి యుగంలోకి నెట్టిందని, దేశంలో స్వేచ్ఛ కరువై అశాంతి, అసహనం పెరిగిపోయిందని ఆందోళన వ్యక్తం చేసారు. మతతత్వ, విభజన రాజకీయాలు దేశానికి ప్రమాదకరం అని, మణిపూర్ హింసతోపాటు వివిధ రాష్ట్రాల్లో మత హింసపై మౌనంవహించొద్దని, ప్రగతిశీల రచయితలు రచనల ద్వారా ఐక్యత, శాంతి వైపు ప్రజలను ప్రేరేపించడానికి కృషి చేయాలనీ అయన కోరారు. సమాజంలో సామాజిక న్యాయం కోసం తీసుకురావాల్సిన మార్పులు ప్రగతిశీల రచయితలు తమ రచనల ద్వారా తెలియజేయాలన్నారు.

# చంపాపేట్ వికలాంగుల సదన్‌లో మధు యాష్కీ గౌడ్ జన్మదిన వేడుకలు

- వికలాంగుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తా
- ఓడినా -గెలిచినా ప్రజాసేవలో ముందుంటా
- మధు యాష్కీ గౌడ్ ఫౌండేషన్ ద్వారా ఉచితంగా విద్య -వైద్యం





కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కి గౌడ్ జన్మదిన సందర్భంగా చంపాపేట్ డివిజన్ రెడ్డి కాలనీలోని హాస్టల్ లోని దివ్యాంగుల మధ్య జన్మదిన వేడుకలు జరువుకున్నారు. దివ్యాంగులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. గడిచిన 10 సంవత్సరాల లో గత ప్రభుత్వం నుండి ఒక్కనోటిఫికేషన్ లేక, హాస్టల్లో కనీస వసతులు లేక మనోవేదనకు గురయ్యామని వికలాంగులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగుల స్థితిగతులు దగ్గరుండి చూశానని, అందుకే మధు యాష్కీ గౌడ్ ఫౌండేషన్ ద్వారా ఉచిత విద్య వైద్యం వంటి పలు సేవా కార్యక్రమాలు తన సొంత నిధులతో చేపడుతున్నానని తెలిపారు. అదే ప్రక్రియలో ఎన్నికల ముందు వీరికి మాట ఇచ్చిన ప్రకారం వికలాంగుల బాలుర బాలికలు హాస్టల్ విద్యార్థులకు మదు యాష్కి గౌడ్ పౌండేషన్ తరవున ,ఆర్ ఓ వాటర్ ప్లాంట్ మరియు ప్యాన్లు సిసి కెమారాలు వాషింగ్ మిషిన్ ఇంటర్నెట్ సదుపాయం ఇతర సామాగ్రి కల్పించడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వంలో జాబ్ క్యాలెండర్ ద్వారా అర్హత ఉన్నవారికి ఉద్యోగాలు కల్పిస్తానని విద్యార్థులకు బరోసాను కల్పించడం మూలంగా అందరు హర్షం వ్యక్తం చేశారు. నిరంకుశ పాలన అంతమైందని , నూతనంగా ఏర్పడ్డ ప్రజాపాలనలో అన్ని రంగాల వారికి సముచిత న్యాయంతో పాటు జీవిత భద్రత కల్పించడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతుందన్నారు. నమ్మిన తెలంగాణ ప్రజలను వంచనకు గురిచేసి అక్రమ ఆస్తులను కూడా పెట్టుకున్న ఎవరిని కాంగ్రెస్ ప్రభుత్వం వదలదని హెచ్చరించారు. వారి భరతం పట్టడానికి ప్రత్యేక ప్రణాళికతో ప్రభుత్వం సిద్ధమవుతుందని అన్నారు. గత ప్రభుత్వం వారి కి అక్కర వచ్చే విధంగా ప్రజలను కొట్టడానికి పోలీస్ వ్యవస్థ తో పాటు మద్యం తాగించటానికి ఎక్సైజ్ శాఖలో మాత్రమే రిక్రూట్మెంట్ చేసిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ ,డివిజన్ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తోకటి కిరణ్, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, గోపాల్ ముదిరాజ్ ,డిసిసి అధికార ప్రతినిధి బద్రీనాథ్ గుప్తా, దుర్గయ్య గౌడ్ ,జహంగీర్ , మొగలివ్వ నారాయణ, జిట్టా సురేందర్ రెడ్డి, రఘునందన్ రెడ్డి,గడ్డం వెంకటేష్,చింటూ,రవీందర్ గౌడ్,రాము యాదవ్,జక్కా సందీప్,వీరేష్ గౌడ్,రఘు, సురేందర్, అబ్దుల్లా, బాలరాజ్, సుజాత,అనిత, యాదమ్మ,సరిత,అలివేలు,భాగ్య,బేబీ తదితరులు పాల్గొన్నారు



శ్రీశైలం దేవస్థానం లోని వెలమ అసోసియేషన్ ట్రస్ట్ సభ్యుడు గొట్టుముక్కల నాగేశ్వరరావు, పావని దంపతుల పెళ్లిరోజు సందర్భంగా శుక్రవారం కూకట్ పల్లి పాత శివాలయం లో అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తీగల పాండురంగారావు, ప్రభాకర్ గౌడ్, ఆలయ నిర్వాహకులు నరసింహులు గౌడ్, శేఖర్ బిక్షపతి పాల్గొన్నారు.

## మధుయాష్కీ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్బీనగర్ ప్రచార కమిటీ చైర్మన్ ప్రకాష్ గౌడ్ ,గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, వేదిరే యోగేశ్వర్ రెడ్డి, దుర్గయ్య గౌడ్ లు ఆయన నివాసంలో కలసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారికి కృతజ్ఞతలు తెలువుతూ రాజకీయంలో గెలువు ఓటములు సహజమని ఓడినా నమ్ముకున్న ప్రజల సమస్యలు పరిష్కరించడంలోనే నిజమైన గెలువుందనీ , ప్రజా క్షేత్రంలో చురుకుగా పనిచేస్తూ గత ప్రభుత్వంలో నష్టపోయిన వారికి న్యాయం చేద్దామని ఆయన సూచించారు.

# బాల కార్మికులు లేని మండలం చూడాలి



హైదరాబాద్ మేజర్ న్యూస్ : శుక్రవారం సింగరేణి కాలనీలో బాలల హక్కుల పరిరక్షణ వేదిక సైదాబాద్ మండల కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.షేక్.మహమూద్ అద్యక్షతన జరిగిన కార్యక్రమానికి బాలల హక్కుల పరిరక్షణ హైదరాబాద్ కన్వీనర్ కృష్ణ గౌడ్,కార్యదర్శి లక్ష్మీ నారాయణ పాల్గొని వారు మాట్లాడుతూ కార్యక్రమంలో సైదాబాద్ మండలంలో షిఫ్టింగ్ పాఠశాలల వలన బాలకార్మికులు తయారైతున్నారు కావున ఈ మండలంలో షిఫ్టింగ్ పాఠశాలలను మూసివేయాలనీ అదేవిధంగా ఎటువంటి షరతులు లేకుండా విద్యార్థలను పాఠశాలలో అడ్మిషన్లు ఇవ్వాలనీ,తరగతీవారి విద్యాసామర్థ్యాలు వచ్చే విధంగా వద్యారంగం పనిచేయాలనీ,బాలకార్మికులు లేని మండలం ఏర్పాటుకు అందరు సహకరించాలనీ పై సమస్యలు పరిష్కారంకోసం సంబందిత అధికారులకు వినతిపత్రాలు,అవసరమైతేధర్నాలు చేసైనా పిల్లల హక్కులు కాపాడుతామని తెలియజేయడం జరిగింది.నూతన కమిటీగా సైదాబాద్ మండల కన్వీనర్ గా షేక్.మహమూద్ ను మరల ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.కో కన్వీనర్లుగా కట్ట.సుదర్శన్,నస్రీన్ ,అడ్వైజర్లుగా మాణిక్ రావు,రవి గార్లు ఎన్నికైయారు.ఎక్స్ క్యూటివ్ సభ్యులు గోపాల్,దశరత్ నాయక్,రమేష్,భర్మ నాయక్ ,విజయ్,మిగితా వారు సభ్యులుగా యమ్.వి.ఫౌండేషన్ సబ్యులు అలివేలు,సాయిలక్ష్మీ ,సంతోషి పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ ప్రభుత్వానికి శుభాకాంక్షలు

### మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :ఏఐటియుసి రాష్ట్ర కార్యాలయం సత్యనారాయణరెడ్డి భవన్ లో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి సమావేశం పూసాల రమేష్ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సంఘం జాతీయ అధ్యక్షురాలు బి.వి.విజయలక్ష్మి మరియు ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజులు మాట్లాడుతూ... సిపిఐ పార్టీ నుండి శాసన సభ్యులు గా కొత్తగూడెం నుండి ఎన్నికైన గౌరవ కూనంనేని సాంబశివరావుకు అభినందనలు తెలిపారు. అలాగే నూతనముగా ఎన్నికైన కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు, అభినందనలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన రూ 10, 000/-లు వెంటనే కార్మికులకు అంద చేయాలని కో రారు. అలాగే వంట కార్మికుల మిగితా సమస్యలు కూడా వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షురాలు శ్రీమతి డి కమలారెడ్డి,సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్,సత్తనపెల్లి విజయలక్ష్మీ, రామకష్ణ , రాజేశ్వరి,రాములు, రామ్మూర్తి, రంగారెడ్డి, ప్రసాద్, వెంకటేష్, సాయిలు, ముంతాజ్,రాధ,మంగ,పున్యవతి, విజయలక్ష్మి,రమ,ప్రమీల, సయ్యద్,వసంత, రాజవ్వ, లక్ష్మి,వసంత,రేఖ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మధుయాస్కి జన్మదిన వేడుకలు



ఎల్బినగర్ మేజర్ న్యూస్:కాంగ్రెస్ పార్టీ ఏ ఐ సి సీ కమిటీ సభ్యులు మధు యాష్కీ గౌడ్ గారి 63వ జన్మదిన సందర్భంగా ఎల్ బి నగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ కార్యకర్తల మధ్యన ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలి వచ్చి మధు యాస్కికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు వారికి కలిసిన వారిలో ప్రవీణ్ రెడ్డి ,కరణ్ కుమార్,సయ్యద్ అమీర్, గౌసుద్దీన్,శివ తదితరులు పాల్గొన్నారు.

# రెండవరోజు వైభవంగా మురుమళ్ళ శ్రీ వీర భద్ర స్వామి కళ్యాణం

-ఆకట్టుకున్న తనికెళ్ల భరణి గీతాలు -అత్యంత మాసక్తికరంగా కొనసాగిన వీరభద్ర స్వామి నామస్మరణ -భక్తిశ్రద్ధలతో పాల్గొన్న భక్తులు





హైదరాబాద్, మేజర్ న్యూస్:శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరభద్ర స్వామి ఆరాధ్య జన సేవా వాహిని ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో జింఖానా గ్రౌండ్స్ జరుగుతున్న శ్రీ వీరభద్ర స్వామి వీధి పళ్ళెం మహోత్సవం రెండవ రోజు కూడా అత్యంత వైభవంగా జరిగింది . నిన్న ఎంతో ప్రతిష్ఠా త్మకంగా ప్రారంభమైన ఈ మహోత్సవం శ్రీ శైలం దేవస్థానం వారిచే శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి వార్ల కల్యాణం, తనికెళ్ల భరణి శివ గీతాలు , ప్రముఖ హరికథా భాగవతార్ శ్రీ మడమల రాంబాబు చే సతీ సుమతి హరికథా గానం అద్భుతంగా జరిగాయి. శుక్రవారం మురుమళ్ల దేవస్థానం వారిచే శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరభద్ర స్వామి వారి కళ్యాణం మహోత్సవం కనుల పండుగగా నిర్వహించారు. ఈ కళ్యాణికి ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవక్తలు శ్రీమతి అనంత లక్ష్మి , బ్రహ్మశ్రీ బంగారయ్య శర్మ గారు వ్యాఖ్యానం అందించారు. ఈ రోజు ఉదయం సామూహిక నవ చండీ హోమాలు, సహస్ర లింగార్చన వేదపండితులు నిర్వ హించారు.అనంతరం ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త పురాణ ప్రవచనకారుడు పద్మశ్రీ గరికపాటి నరసింహారావు చే సామూహిక సౌందర్య లహరి పారాయణం ప్రవచనం జరిగింది. సాయంత్రం ప్రముఖ నామసంకీర్తనాచార్యులుశ్రీ కొడ కండ్ల రాధా కృాఎష్ణ శర్మ బృాఎందం ఆలపించిన భక్తి గీతాలతో జింఖానా గ్రౌండ్స్ ప్రాంగణం మారుమ్రోగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన హనుమధ్ ఉపాసకులు వక్కలంక ఆశ్రమాధీశ్వర్లు శ్రీ శ్రీ శ్రీ వాసుదేవానంద భారతి స్వామి అనుగ్రహ భాషణం చేశారు. .ఈ కార్యక్రమానికి జంట నగరాల నలుమూలలనుండి అనేక మంది ఆరాధ్యులు, ట్రస్టు సభ్యులు తాడికొండ విజయ కుమార్, ట్రస్టు సభ్యులు సుధాకర్ గుప్తా, తాడికొండ శశి భూషణ, యమునా పాఠక్ , దుర్గాప్రసాద్, విశ్రాంత ఐ. ఏ.ఎస్. ముక్తేశ్వర రావు,ఆకాశ వాణి విశ్రాంత వ్యాఖ్యాత మడిపల్లి దక్షిణా మూర్తి, సంస్కృాఎత పండితులు సిద్ధరామయ్య శర్మ గారు తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కి జన్మదిన సందర్భంగా పండ్ల పంపిణీ





హయత్ నగర్ మేజర్ న్యూస్: ఎల్. బి నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఏ.బ్లాక్ ప్రెసిడెంట్ గుర్రం శ్రీనివాస్ రెడ్డి. అద్వర్యం ప్రచార కమిటీ చైర్మన్ వుట్టినరోజు సందర్భంగా సుధీర్ ఫౌండేషన్. విద్యార్ధులకు పండ్లు పంపిణి చేసిన గుర్రం శ్రీనివాస్ రెడ్డి భోజన సరుకులు అందజేశారు ఈ కారిక్రమం కాంగ్రెస్ పార్టీ . కార్యకర్తలు. ఎస్టీ .సెల్ ప్రెసిడెంట్ ధనావత్ శ్రీనివాస్ నాయక్ ,కళ్యాణ్ ,ఎస్సీ .సెల్ ప్రెసిడెంట్ చిన్న ,సొంతోష్ ,వెంకటేష్ ,హన్మంతు ,గోపి ,బాబూలాల్ తడితురులు నాయకులు పాల్గొన్నారు

# నిజాంపేట్‌లో ఉద్యమ కారులమంటూకబ్జాలు

## -ఇంటి స్థలం చాలదన్నట్లు అదనంగా దోచుకుంటున్న వైనం -ప్రశ్నిస్తే రెచ్చిపోతున్న వైనం















కుత్బుల్లాపూర్, మేజర్ న్యూస్ :నిజాంపేట్ కార్పొరేషన్‌లో భూకబ్జాదారులు రెచ్చిపోతున్నారు. ఉద్యమ కారులమంటూ గత 10 ఏళ్లుగా దోచింది చాలదన్నట్లు తాజాగా ప్రభుత్వ భూమి కనబడితే చాలు కబ్జాలు చేసేస్తూ పక్కా నిర్మాణాలు నిర్మిస్తున్నారు. నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి సర్వేనెంబర్ 191లో ఎక్కువగా ఉద్యమకారులమంటూ బీఆర్ఎస్ నేతలు రెచ్చిపోతున్నారు. గతంలో ఆక్రమించిన నివాస స్థలాలు చాలదన్నట్లు ఇప్పుడు జీవో నెంబర్ 59 పేరు చెప్పి ఒక్కొక్కరు 300 ఆ పై 500 గజాల స్థలాలను ఆక్రమించి చకచక అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్నారు. సదరు నిర్మాణాలకు ఎలాంటి నిర్మాణ అనుమతులు లేకుండానే ప్రభుత్వ భూమిలోకి చొరబడి నిర్మిస్తున్నా ఇటు రెవెన్యూశాఖ కాని అటు నిజాంపేట్ మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ కాని కిమ్మనడం లేదు. ఇప్పటికే బీజేపీ ప్రభుత్వ స్థలాల కబ్జాల పై పోరాడుతూ ప్రజావాణిలో రెగ్యూలర్‌గా లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తుంది. కాని బాచుపల్లి తహశిల్దార్ కాని, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాని ప్రజావాణి ఫిర్యాదుల పై ఎలాంటి స్పందన లేకుండా నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తుండటంతో కబ్జాదారులు అందినకాడికి ప్రభుత్వ భూమిని దోచేస్తున్నారు. కొందరైతే 60 గజాల ప్లాట్లు చేసి ఒక్కో ప్లాట్ రూ. 10 లక్షలకు విక్రయిస్తూ సొమ్మచేసుకుంటున్నారు.

పట్టించుకోని రెవెన్యూ అధికారులుపట్టపగలే ప్రభుత్వ భూముల్లో కబ్జాలు జరుగుతున్నప్పటికీ రెవెన్యూశాఖ మాత్రం తమకు సంబంధం లేదన్నట్లుగా వ్యవహరిస్తుంది. ముఖ్యంగా బాచుపల్లి తహశిల్దార్ తాను కేవలం ఎలక్షన్స్ విధులకు మాత్రమే వచ్చానని కబ్జాలకు తన విధులకు ఎలాంటి సంబంధం లేదని వాదిస్తున్నారు. ఇక ఆర్ఐ , మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ అధికారిణి ఇలా ప్రతి ఒక్కరు ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమవుతుంటే బాధ్యతగా చర్యలు తీసుకోవాల్సిన ఉన్నా అదేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు.ఎలాంటి నిర్మాణం లేకున్నా రెగ్యూలరైజేషన్ కోసం దరఖాస్తులుకార్పొరేషన్‌కు చెందిన కొంతమంది కార్పొరేటర్లు, ఓ ప్రజాప్రతినిధి భర్త , బీఆర్ఎస్ లీడర్లు జీవో 59ని అడ్డుపెట్టుకుని ఎలాంటి నిర్మాణం లేకున్నా ఖాళీ స్థలాలకు జీవో 59 కింద రెగ్యూలరైజేషన్ కోసం దర ఖాస్తు చేసుకోవడం విడ్డూరంగా ఉంది. వెరిఫికేషన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, ఆర్ఐ లకు పెద్ద ఎత్తున ముడుపులు ఇచ్చి జీవో 59 తతంగాన్ని ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ లీడర్లు తమకు అనుకూలంగా మల్చుకున్నట్లు వార్తలు కోడైకూస్తున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో జీవో నెంబర్ 58, 59 పై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి అక్రమార్కుల పై కఠిన చర్యలు తీసుకోవాలనే డిమాండ్ వ్యక్తమవుతుంది

# పారిశుద్ధ్య కార్మికులకు పిపిఈ సేఫ్టీ కిట్స్ పంపిణీ



హయత్ నగర్ మేజర్ న్యూస్:హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి శుక్రవారం డివిజన్లోని కామల నగర్ లో పారిశుద్ధ్య కార్మికులకు పి పి ఈ సేఫ్టీ కిట్స్ ( పర్సనల్ ప్రొటెక్షన్ ఎక్విప్మెంట్స్ ) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా విధుల నిర్వహణలో ఎలాంటి అలసత్వం వహించకుండా హయత్ నగర్ లో ఉన్నటువంటి కాలనీల పరిసరాలు ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని వారు విజ్ఞప్తి చేశారు. విధుల నిర్వహణ ఎలాంటి సమస్యలు ఉన్న తక్షణమే వారికీ తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ జవాన్ లక్ష్మయ్య, సూపర్వైజర్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్‌ను సత్కరించిన బల్దియా కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃబల్దియా కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ప్రతినిధుల బృందం శుక్రవారం టోలిచౌకిలోని మెరాజ్‌కాలనీలోగల కార్వాన్ ఏమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రత్యేకంగా కార్వాన్ ఏమ్మెల్యేగా హ్యాట్రిక్ రికార్డును సాధించిన ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్‌నుకల్సి శాలువాకప్పి ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు,పార్టీ ప్రతినిధులు,కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా 60 స్టోర్లతో భారతదేశపు అతిపెద్ద ఆపిల్ ప్రీమియం రి సెల్లర్‌గా అవతరించిన ఆప్ట్రానిక్స్





సోమాజిగూడ/మేజర్ న్యూస్: భారతదేశవు స్థానిక యాపిల్ నివుణుడు, మరియు వేగంగా అభివృద్ధి చెందుతున్న భాగస్వామి ఆప్ట్రానిక్స్. భారతదేశంలోని ఈ మోనో బ్రాండ్ భాగస్వామి , 60 స్టోర్లతో భారతదేశవు అతిపెద్ద యాపిల్ భాగస్వామిగా అవతరించింది. ఆర్థిక సంవత్సరం 2024 చివరి నాటికి దాని స్టోర్ల సంఖ్యని 100కి చేర్చాలనే లక్ష్యంతో తమ కార్యకలాపాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 2011లో బేగంపేట్లో ఒకే స్టోర్తో ప్రారంభమైన ఆప్ట్రానిక్స్, ఆపిల్ భాగస్వామిగా దేశవ్యాప్తంగా ఎదుగుతోంది, ప్రస్తుతం 20 నగరాల్లో 60 రిటైల్ స్టోర్లు మరియు 16 సర్వీస్ సెంటర్లు సంస్థకు ఉన్నాయి. దేశవ్యాప్తంగా 600 మంది ఉద్యోగులతో, ఆపిల్ యొక్క సాంకేతికతను అందరికీ అందుబాటులోకి తీసుకురావటానికి ఆప్ట్రానిక్స్ కట్టుబడి ఉంది. ఆపిల్ యొక్క విజన్ 2030కి అనుగుణంగా పర్యావరణం పట్ల బాధ్యత వహించే మొదటి ఆపిల్ ప్రీమియం భాగస్వామిగా కూడా ఆప్ట్రానిక్స్ నిలిచింది. దీనితో పాటుగా ఇ-వ్యర్థాలను బాధ్యతాయుతంగా పారవేయడంపై అవగాహన కల్పించడంలో ముందంజలో ఉంది. తమ మొదటి ఆపిల్ ప్రీమియం పార్టనర్ స్టోర్తో, వారు తమ ఇ-వ్యర్థాలను పారవేసేందుకు వినియోగదారులను ప్రోత్సహిస్తూ చెన్నైలో ఇ-వేస్ట్ టవర్ను ప్రారంభించారు. ఈ కార్యక్రమం పర్యావరణ సుస్థిరత పట్ల బ్రాండ్ యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ఆప్ట్రానిక్స్ ఇటీవల కార్పొరేట్ ఆపిల్ వ్యాపార పరిష్కారాలలోకి ప్రవేశించింది. మీరు స్టార్టప్ లేదా పెద్ద సంస్థ అయినా, ఆప్ట్రానిక్స్ ఆపిల్ ఉత్పత్తుల విక్రయాల విచారణల కోసం, ఆప్ట్రానిక్స్ వెబ్సైట్ను సందర్శించండి. తమ 60 వ స్టోర్ మైలురాయిని జరుపుకోవడంలో భాగంగా, ఆప్ట్రానిక్స్ ప్రత్యేకమైన సోషల్ మీడియా పోటీని నిర్వహిస్తోంది. లీడర్బోర్డ్లో అగ్రస్థానంలో ఉన్న పార్టిసిపెంట్ సరికొత్త ఐ ఫోన్ 15 ప్రో ని మరియు రూ. 20,500 విలువైన బహుమతి వోచర్ల యొక్క గొప్ప బహుమతి ప్యాక్ను గెలుచుకుంటారు. లీడర్బోర్డ్లో 2వ మరియు 3వ స్థానాల్లో ఉన్నవారు గిఫ్ట్ వోచర్లతో పాటు వరుసగా ఆపిల్ వాచ్ సిరీస్ 8 మరియు ఎయిర్ పాడ్స్ ప్రోని గెలుచుకుంటారు. ఈ పోటీ డిసెంబర్ 14న ప్రారంభమై డిసెంబర్ 17న ముగుస్తుంది. మరింత తెలుసుకోవడానికి వారి ఇన్స్టాగ్రామ్ ఖాతాను చూడవచ్చు .సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సుతిందర్ సింగ్ మరియు సీఈఓ మేఘ సింగ్ ఓ ప్రకటన లో తెలిపారు

# ఏ డబ్ల్యు ఎస్ సహాయంతో పునర్నిర్మించిన తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్ ప్రారంభం

## - వర్షపు నీటిని వ్యవసాయానికి ఉపయోగించేందుకు 50 ఫామ్ పాండ్‌ల అభివృద్ధికి యోచన






హైదరాబాద్, మేజర్ న్యూస్ : అమెజాన్ వెబ్ సర్వీసెస్ (ఏ డబ్ల్యు ఎస్) ఇన్‌కమ్యూనిటీస్ ప్రోగ్రామ్‌లో భాగంగా రంగారెడ్డి జిల్లా షాబాద్‌లోని తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్ (టీ ఎస్ ఎం ఎస్) వునరుద్ధరణ, సుందరీకరణ పనులు పూర్తి చేశారు. ఈ భవనాన్ని తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్ అదనవు డైరెక్టర్ రమణ కుమార్, రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి పీ సుశీంద్రరావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి వీఎల్ అనురాధ, ఏ డబ్ల్యు ఎస్ డేటా సెంటర్ ప్లానింగ్ అండ్ డెలివరీ వైఎస్ ప్రెసిడెంట్ కెర్రీ పర్సన్ సమక్షంలో గురువారం ప్రారంభించారు. ఈ పాఠశాల వునర్నిర్మాణంలో విద్యుత్, ప్లంబింగ్ ఇతర పనులు ఉన్నాయి. పిల్లల కోసం పాఠశాల గోడలపై రంగులతో వేసిన చిత్రాలు ఆకర్షణీయంగా ఉన్నాయి. లైబ్రరీతో పాటు తరగతి గదులలో కొత్త ఫర్నిచర్ కూడా ఉంది. తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్లో 20 గ్రామాల నుంచి సుమారు 800 మంది విద్యార్థులు షాబాద్‌లోని ఈ స్కూల్లో విద్యను అభ్యసిస్తున్నారు. ఈ రెసిడెన్షియల్ స్కూల్లోనే ఉంటున్నారు. ఈ సంవత్సరం ప్రారంభంలో ఏ డబ్ల్యు ఎస్ థింక్ బిగ్ స్పేసెస్ ప్రోగ్రామ్ ప్రారంభించినప్పటి నుంచి విద్యార్థులు సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, ఆర్ట్స్, మ్యాథమెటిక్స్ (ఎస్ టీ ఈ ఏ ఎం) విభాగాలపై ఆసక్తిని పెంపొందించేలా చేయడంపై దృష్టి సారించింది. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా జిల్లా విద్యాశాఖాధికారి పీ సుశీంద్రరావు మాట్లాడుతూ పాఠశాల మౌలిక సదుపాయాలు మెరుగుపరచడానికి అమెజాన్ వెబ్ సర్వీసెస్ వంటి సంస్థలు నిబద్ధతను అభినందించాల్సిన అవసరం ఉందన్నారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులు, తల్లిదండ్రులలో విద్యపై విశ్వాసాన్ని కలిగిస్తాయని తెలిపారు. సైన్స్, టెక్నాలజీ, కళలు, గణిత శాస్త్రాలలో విద్యార్థులలో ఆసక్తి, ఉత్సుకతను రేకెత్తిస్తాయని చెప్పారు. ఏ డబ్ల్యు ఎస్ థింక్ బిగ్ స్పేసెస్ ప్రోగ్రామ్‌తో షాబాద్‌లోని తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్ లెర్నింగ్ ఫలితాలను పెంచడానికి, ఉజ్వల భవిష్యత్తును నిర్మించడానికి, పిల్లలను శక్తివంతం చేయడానికి అద్భుతమైన అవకాశమన్నారు.

# 3500 మంది రన్నర్స్‌తో ఐదో వేవ్‌రన్

## - ముఖ్య అతిథి జయేష్ రంజన్ జెండా ఊపి ప్రారంభించారు







హైదరాబాద్, మేజర్ న్యూస్ : హైదరాబాద్‌లోని ప్రముఖ ఐటీ సెజ్ వేవ్‌రాక్‌లో ఐదో 'వేవ్‌రన్' అయిన మినీ మారథాన్‌ను ఉత్సాహపూరిత వాతావరణంలో శనివారం నిర్వహించారు. ఈ 'వేవ్‌రన్' ను ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ ఐ సీ, ఐటీ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్ జెండా ఊపి ప్రారంభించారు. ఇందులో 3500 మందికి పైగా రన్నర్స్ పాల్గొన్నారు. ఈ రన్లో అన్ని వయసుల వారు 10కే, 5కే, 3కే కేటగిరీ పరుగులో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ రన్ ద్వారా 'అనుసంధానం, స్థిరత్వం' అనే అంశంపై సందేశం ఇచ్చారు. ఈ ఏడాది రన్ థీమ్ 'సమానత్వానికి లింగం లేదు'. ఈ సందర్భంగా జయేష్ రంజన్ మాట్లాడుతూ ఈ వేవ్ రన్ అద్భుతమైన ప్రోగ్రామ్ అన్నారు. కోవిడ్‌కు ముందు కొన్ని సంవత్సరాలు ఈ రన్‌ను హోస్ట్ చేశారన్నారు. కోవిడ్ అనంతరం ఈ పరుగును తిరిగి ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ పరుగుకు అద్భుతమైన స్పందన వచ్చిందన్నారు. 3కే, 5కే, 10కే విభాగాల్లో వేలాది మంది ఈ రన్‌లో పాల్గొన్నారని తెలిపారు. ఈ రన్‌లో అధిక మంది ఇక్కడ ఉద్యోగులు, తమ పిల్లలు, కుటుంబాలతో పాల్గొనడం అభినందించదగ్గ విషయమన్నారు. జీవన విధానంలో స్త్రీ, వురుషుల సమానత్వం అనే గొప్ప లక్ష్యంతో ఈ రన్ నిర్వహించారని తెలిపారు. ఈ సందర్భంగా వేవ్‌రాక్ సీనియర్ డైరెక్టర్, హెడ్ (ప్రాపర్టీ మేనేజ్‌మెంట్) కల్నల్ సంజయ్ భరద్వాజ్ మాట్లాడుతూ వేవ్‌రాక్ కొన్నేళ్లుగా ఈ రన్‌ని నిర్వహిస్తోందన్నారు. కోవిడ్ కారణంగా అంతరాయం ఏర్పడిందని చెప్పారు. ప్రతి ఏడాది ఏదో ఒక సామాజిక విషయానికి మద్దతు ఇస్తున్నామన్నారు. ఈ ఏడాది 'లింగ సమానత్వం' కారణాన్ని సమర్థిస్తున్నామని తెలిపారు. అందుకే రన్ థీమ్ 'సమానత్వానికి లింగం లేదు' అన్నారు. ఈ రన్‌లో ఎలక్ట్రిక్ స్కూటర్లు, ఎలక్ట్రిక్ బైకలు వంటి బహుమతులు అందజేశామని తెలిపారు.

# హ్యాంస్ టెక్ కాలేజ్ లో కనుల విందుగా వార్షిక ఫోటో ఎగ్జిబిషన్



సోమాజిగూడ/మేజర్ న్యూస్: క్రియేటివ్ ఎడ్యుకేషన్లో ప్రముఖ సంస్థ అయిన హామ్స్టెక్ కాలేజ్, తన వార్షిక ఫోటోగ్రఫీ ఈవెంట్ అయిన పిక్సెల్ పర్ఫెక్ట్ విజువల్ స్టోరీలను విజయవంతంగా నిర్వహించింది. ప్రతిభ తో రూపొందించిన అసాధారణ ప్రదర్శన అతిథులు మరియు న్యాయనిర్ణేతలను విశేషంగా ఆకట్టుకుంది . పంజాగుట్ట , నాగార్జున హిల్స్లోని హామ్స్టెక్లో జరిగిన ఈ కార్యక్రమంలో ఫోటోగ్రఫీ ఔత్సాహికులు మరియు పరిశ్రమ నివుణులను ఒక రోజులో దృశ్యమానమైన కథలు మరియు కళాత్మక వ్యక్తీకరణలతో చూపరులను అమితంగా ఆకట్టుకుంది. విద్యార్థులు తమ పోటీతత్వానికి అనుగుణంగా తీసిన ఛాయచిత్రాలు మరియు వారి సృజనాత్మక నైవుణ్యానికి గుర్తింవుగా నిలుస్తుందని న్యాయ నిర్ణేతలుగా వచ్చిన వారు తెలిపారు. ఈ ఈవెంట్లో ఫ్రేమ్ల యొక్క అద్భుతమైన సేకరణలను ప్రదర్శించారు. ఉత్కంఠభరితమైన ప్రకృతి దృశ్యాల నుండి అధివాస్తవిక పోర్ట్రెయిట్ల వరకు, స్నాప్షాట్లు పాల్గొనేవారి దృక్పథం మరియు నైవుణ్యం యొక్క లోతును ప్రతిబింబిస్తాయన్నారు. సంస్థ వారి సృజనాత్మకత యొక్క సరిహద్దులను ముందుకు తీసుకురావడానికి వారిని ప్రోత్సహించే లక్ష్యంతో ఒక అవార్డు వేడుకతో పాల్గొనేవారి విజయాలను జరుపుకుంది. హ్యామ్స్ టెక్ పరిశ్రమ యొక్క అత్యుత్తమ నైపణ్యాభివృద్ధి కి తోడ్పాటు నీ అందిస్తూ వారి ప్రతిభను మరియు నెట్వర్క్ను ప్రదర్శించడానికి డైనమిక్ ప్లాట్ఫారమ్ గా నిలుస్తుందని విద్యార్థులు అన్నారు. రోజు చివరిలో, పిక్సెల్ పర్ఫెక్ట్ ఆకట్టుకునే కథలను వివరించేలా చూసింది మరియు ప్రేక్షకులకు సరైన భావోద్వేగాలను కలిగించిందని న్యాయ నిర్ణేతలు తెలిపారు.

# శివ సాయి నగర్ అధ్యక్షుడిగా ఎంపల్లి పద్మారెడ్డి మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నిక




కాప్రా,మేజర్ న్యూస్:చర్లపల్లి డివిజన్ శివ సాయి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా ఎంపల్లి పద్మారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈనెల 12వ తేదీ మంగళవారం నుంచి ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమై శుక్రవారం రోజుతో ముగిసింది. చివరి రోజైన శుక్రవారం వరకు వారు కాకుండా ఇతరులు ఎవరు నామినేషన్లు దాఖలు చేయకపోవడంతో వారు పోటీ లేకుండా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా కొండగళ్ల అశోక్ ఉపాధ్యక్షులుగా కాసుల సురేష్ గౌడ్ నారా నరసింహులు కోశాధికారిగా సరికొండ రమేష్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ పూర్తిస్థాయి సంక్షేమ సంఘం కమిటీని ప్రమాణస్వీకారం కార్యక్రమానికి ముందు ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను సాయంత్రం సంక్షేమ సంఘం భవనంలో కాలనీవాసులతో పాటుగా వాసవి శివ నగర్, నాగార్జున నగర్, శ్రీ సాయి కృష్ణ ఎంక్లేవ్ తదితర కాలనీల ప్రతినిధులు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు మహిళలు పాల్గొన్నారు.



టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా మల్కాజ్గిరి పార్లమెంట్ మాజీ యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ బిన్ జహంగీర్ శుభాకాంక్షలు తెలిపారు.

కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్

# ఘనంగా సెయింట్ మార్టిన్ 25వ వార్షికోత్సవ వేడుకలు








జీడిమెట్ల మేజర్ న్యూస్ : 128 – చింతల్ డివిజన్ శ్రీ సాయి కాలనీలోని సెయింట్ మార్టిన్స్ హై స్కూల్ లో 25వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ 25వ వార్షికోత్సవ సెలేస్టియల్ క్రెసెండో కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ. వివేకానంద, ఆర్టిస్ట్ పరోడి గురుస్వామి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థుల నుంచి వందనం స్వీకరించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమన్నారు. అదేవిధంగా విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో శిక్షణ పొందినట్లయితే మానసిక దృా ఎఢత్వంతో పాటు శారీరక దృాఎఢత్వాన్ని పొందవచ్చన్నారు. అనంతరం విద్యలో, సాంస్కృాఎతిక కార్యక్రమాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ వైస్ ప్రెసిడెంట్ జి. చంద్రశేఖర్ యాదవ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు జి.రాజశేఖర్ యాదవ్, జి. జై కిషన్ యాదవ్, ప్రిన్సిపల్ అనిత రావు చెప్యాల తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హరిహర పుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో 18వ పడిపూజ



బోరబండ, మేజర్‌న్యూస్ : జూబ్లిహిల్స్ నియోజకవర్గం, బోరబండ డివిజన్ సైట్ 2లో హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో నిర్వహించిన 18వ మహా పడిపూజ కార్యక్రమం ఆలయ అధ్యక్షులు, గురు స్వాములు సోమ నరేందర్, సురేష్‌గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు లక్ష్మణ్‌గౌడ్ మాట్లాడుతూ దైవచింతనతో మానసిక ప్రశాంతత చేకూరడమే కాకుండా విఘ్నాలు లేకుండా చేపట్టిన ప్రతి కార్యం ఫలవంతమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి సురేష్, ప్రవీన్, ఆలయ కమిటీ సభ్యులు కాశీరావు, బాలకృష్ణ, విజయ్, తివారి, సోమేష్, నిరంజన్, గోవింద్, రాజ్‌గౌడ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జనగాం జిల్లాకు పాపన్న పేరు పెట్టేందుకు మంత్రి కృషి చేయాలి

## మంత్రి పొన్నం ప్రభాకర్ సన్మాన సభలో అంబాల విజ్ఞప్తి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : హైదరాబాద్ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఎన్టీఆర్ ఆడిటోరియంలో తెలంగాణ గౌడ సంఘము ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రవాణా, బి.సి.సంక్షేమ శాఖల మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ కు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సభలో తెలంగాణ గౌడ సంఘము ఆహ్వానం మేరకు పాల్గొన్న గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్ మంత్రిని ఉద్దేశించి మాట్లాడుతూ.... బహుజన వీరుడు సర్దార్ పాపన్న స్థావరమైన హుస్నాబాద్ నుంచి తను విజయకేతనం ఎగరేయడం గౌడ జాతి బిడ్డలందరికీ గర్వకారణం అన్నారు. ఇదే ప్రాంతం నుంచి జాతి కోసం జీవితాన్ని అర్పించిన దేశిని చిన్న మల్లయ్య నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారని గుర్తు చేశారు. అటువంటి మహనీయుల ఆశయాల వారధిగా ఆ నియోజకవర్గము నుండి నేడు పొన్నం ప్రభాకర్ కొనసాగడం అభినందనీయమని తన హర్షాన్ని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ తమ బీసీ డిక్లరేషన్ లో జనగామ జిల్లాకు పాపన్న జిల్లాగా పేరు పెడతానని హామీ ఇచ్చిందని మంత్రికి గుర్తు చేశారు . బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ట్యాంకుబండపై పాపన్న విగ్రహం పెట్టేందుకు జీవోను సైతం జారీ చేసిందని చెప్పారు . తమ ప్రభుత్వంలో ఈ రెండు కార్యాలను నిర్వర్తించాల్సినటువంటి బాధ్యత మంత్రి పొన్నం ప్రభాకర్ భుజస్కంధాలపై ఉందని ఈ సందర్భంగా అంబాల నారాయణ గౌడ్ పేర్కొన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో గౌడ ఐక్య సాధన సమితి కార్యానిర్వాహక అధ్యక్షుడు బబ్బురి భిక్షపతి గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ పొన్నం నారాయణ గౌడ్ ,గౌడ ఐక్య సాధన సమితి ముఖ్య నాయకుడు పులి శివకుమార్ గౌడ్ ,రాష్ట్రఅధికార ప్రతినిధి పంజాల నరసింహ గౌడ్ , మహిళ వర్కింగ్ ప్రెసిడెంట్ పచ్చి మడ్ల మానస గౌడ్ ,విద్యార్థి విభాగం నాయకుడు మాలెల బాలక్రిష్ణ గౌడ్ ,నాయకులు రాజు గౌడ్ ,రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల తీర్పును గౌరవిస్తూ కొత్త ప్రభుత్వానికి సహకరిద్దాం : కేటీఆర్



దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజల తీర్పును గౌరవిస్తూ కొత్త ప్రభుత్వానికి సహకరిద్దామని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పార్టీ శ్రేణులకు సూచించారు. శుక్రవారం ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కేపీ వివేకానందలు అసెంబ్లీలో కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ఎన్నికల క్షేత్రంలో గెలుపోటములు అత్యంత సహజమన్నారు. నిరాశ చెందకుండా ప్రజలతో మమేకమై వారి విశ్వాసాన్ని తిరిగి చూరగొనాల్సిన బాధ్యత నాయకులపైనే ఉందన్నారు. నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృాషి చేయాలని తెలిపారు.

# మార్నింగ్ వాక్‌తో అభివృద్ధి వేగం - కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

హయత్ నగర్ మేజర్ న్యూస్:మార్నింగ్ వాక్ లో భాగంగా హయత్ నగర్ డివిజన్ లోని పలు కాలనీలతో పాటుగా శారదా నగర్ కాలనీలో శుక్రవారం స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పర్యవేక్షించారు. శారదా నగర్ కాలనీ పేస్ – 3 లో సరిపడా డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో తరచూ డ్రైనేజీ పొంగి కాలనీ వాసులకు ఇబ్బంది కలుగుతుందని తెలపడంతో సమస్యను కార్పొరేటర్ పరిశీలించారు. వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి వెంటనే ప్రణాళికను రూపొందించి లెవెల్స్ పరిశీలించాలని తెలిపారు. ఈ కార్యక్రమం కాలనీలో అధ్యక్షుడు నర్సింహా రావు, బీజేపీ డివిజన్ ప్రధాన కార్యదర్శి గోవింద చారి, బీజేపీ నాయకులు అరుణ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# డిప్యూటీ సిఎంకు ఆకృతి శుభాభివందనలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃడిప్యూటీ సిఎంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన మల్లు భట్టి విక్రమార్కను జంట నగరాల్లోని ప్రముఖ సాంస్కృతిక సంస్థ ఆకృతి అధ్యక్షుడు సుధాకర్ శుక్రవారం కలిసి శుభాభివ ందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో, జ్ఞాపికతో సత్కరించారు. సాంస్కృతిక కార్యక్రమాల సరళిని ఆయన అడిగి తెలుసుకున్నారు. సాహితీ, సాంస్కృతిక పరంగా తెలంగాణ రాష్ట్రం ఫరిడ విల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాకారుడు మోహనకృష్ణ,తో పాటు పలువురు ఆకృతి సభ్యులు డిప్యూటీ సిఎంకు శుభాకాంక్షలు తెలిపారు.

# పోలీస్ అధికారి కావాలనుకున్న చిన్నారి కోర్కె తీర్చిన బంజారా హిల్స్ పోలీసులు

**- చిన్నారి కోర్కెను తీర్చేందుకు సహకారం అందించిన మెకే ఏ విష్ ఫౌండేషన్ -భవిష్యత్‌లో మంచి పోలీసు అధికారిని అవ్వాలని ఉంది పోలీసులతో చిన్నారి ఆకాంక్ష - రేక్టమ్ క్యాన్సర్‌తో బాధపడుతున్న చిన్నారి.**





సోమాజిగూడ/మేజర్ న్యూస్ : గుంటూరు కి చెందిన అనుపోజు బ్రహ్మం , తల్లీ లక్ష్మి దంపతుల కి చెందిన రెండవ కుమారుడు మోహన్ సాయి (7) 4 వ తరగతి పూర్తి చేసుకున్నాడు. గత సంవత్సరం పాటశాల సెలవుల్లో చిన్నారి మోహన్ సాయి అనారోగ్యం పాలవ్వడం తో వైద్య పరీక్షల అనంతరం చిన్నారికి రెక్టం క్యాన్సర్ అని వైద్యులు నిర్ధారించారు. దీంతో సంవత్సర కాలంగా బంజారా హిల్స్ లోని బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి లో వైద్య చికిత్స పొందుతున్నాడు. చిన్నారికి పోలీసు అధికారి కావాలన్న కోరిక ను తల్లి దండ్రుల ద్వారా తెలుసుకున్న ఆసుపత్రి సిబ్బంది మెక్ ఏ ఫౌండేషన్ సభ్యులు ద్వారా చిన్నారి నీ బంజారా హిల్స్ పోలిస్ స్టేషన్ కు తీసుకు వెళ్లి అతని కోర్కె గురించీ తెలియజేశారు. దీంతో అక్కడి సిబ్బంది పోలిస్ డ్రెస్ లో వచ్చిన చిన్నారి నీ ఆప్యాయం గా ఆహ్వానించి పోలీస్ అధికారి గా సిట్ లో కూర్చోబెట్టి అతని కోర్కె ను తీర్చారు. అప్పుడే స్టేషన్ కు వచ్చిన ఒ పిర్యాదు దారుడి తో మాట్లాడించారు. డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ జాకీర్ హుస్సేన్ చిన్నారి కి పోలీసు గౌరవ వందనం చేసి , చిన్నారి నుంచి కూడా గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం అడ్మిన్ సబ్ ఇన్స్పెక్టర్ శివ శంకర్ చిన్నారికి పోలీస్ స్టేషన్లో జరిగే పని విధానం గురించి వివరించారు. అనంతరం చిన్నారికి సబ్ ఇన్స్పెక్టర్ రవీందర్ ఇతర సిబ్బంది బహుమతులను అందజేశారు. చిన్నారి త్వరగా కోలుకోవాలని స్టేషన్ సిబ్బంది ఆకాంక్షించారు. భవిష్యత్ లో తప్పకుండా పోలిసు అధికారి అయ్యి సమాజానికి సేవ చేయాలని చిన్నారిని డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ జాకీర్ హుస్సేన్ ఆశీర్వదించారు.

# ప్రపంచ తెలుగు మహాసభలను విజయవంతం చేయాలి

## ఆంధ్ర సరస్వతి పరిషత్ అధ్యక్షులు గజల్ శ్రీనివాస్



హైదరాబాద్, మేజర్ న్యూస్: ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఉప కులపతి ఆచార్య పద్మరాజు, విశ్వవిద్యాలయ రిజిస్టర్ ఆచార్య ఆచార్య జి సుధాకర్, తెలుగు విభాగవు ఆచార్యులు టి సత్యనారాయణ గారు, డాక్టర్ టి వాసు గారు, డాక్టర్ కె.వి.ఎం.బి.ప్రసాద్, ఈసీ మెంబర్ గంధం నారాయణ రావు గారు , ఆంధ్ర సారస్వత పరిషత్ ముఖ్య సంచాలకులు కేశిరాజు రాంపప్రాద్, శోభాయాత్ర సంచాలకులు మురళి, సుమేధా వెంకట్ రాజు రాజమహేంద్రవరంలోని గైట్ కళాశాల ప్రాంగణంలో జనవరి 5 6 7 తేదీలలో నిర్వహించే రెండవ ప్రపంచ తెలుగు మహాసభల కరపత్రికలను ఈరోజు ఆవిష్కరించారు. తమ విశ్వవిద్యాలయం ద్వారా ఈ మహాసభలు విజయవంతం కావడానికి తమ వంతు సహకారం అందిస్తామని ఈ మహాసభలు విజయవంతం కావడానికి అందరూ కృాఎషి చేయాలని అని విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య పద్మరాజు గారు తెలిపారు. గజల్ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగు భాషా- మనోవిజ్ఞాన శాస్త్ర పై మొదటిసారిగా ఇటువంటి సదస్సు మొదటిసారి ఈ తెలుగు భాషలో నిర్వహిస్తున్నామని, పరిశోధనా పత్రాలను తెలుగు భాష నేర్చుకోవడంలో మనోవిజ్ఞాన శాస్త్రం ఆవశ్యకత అనే అంశంపై నిర్వహిస్తున్నామని, ఈ సదస్సు జనవరి 7వ తారీకు ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతుందని, ఈ సదస్సు లోని వ్యాసాలను ముద్రించడానికి సహకరించిన వారు ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్, యన్. శేషారెడ్డి గారు అన్నారు. పరిశోధనా పత్రముల సమర్పణకు కావలయు మార్గదర్శకాలు - సూచనలు : పరిశోధనా పత్రములు సమర్పించువారు మనోవిజ్ఞాన శాస్త్రములో పట్టభద్రులై యుండవలెను. ఎ4 పేపరు నందు 500 మాటలకు మించకుండా పరిశోధనా పత్రమును సమర్పించవలెను. మనోవిజ్ఞాన సదస్సులో 3 నిమిషములలో ఆ పత్రమును వేదికపై సమర్పించవలెను. పరిశోధనా పత్రములు సమర్పించుటకు ఆఖరు తేదీ 19-12-2023. తదుపరి అందినవాటిని స్వీకరింపబడవు. పరిశోధనా పత్రములను పిడిఎఫ్ ఫార్మాట్ వాట్సాప్ (నెం. 8374232579) ద్వారా పంపవలెను. పరిశోధనా పత్రము వారి స్వంతము అని ధృాఎవీకరించవలెను. నిర్వాహకులకు ప్రచురణకు అనుమతి కలదు. మనోవిజ్ఞాన సదస్సు సమర్పించు తేదీ మరియు సమయము తెలుపబడును. పరిశోధన పత్రములోని విషయము కుల, మత, ప్రాంత, రాజకీయ మొదలగు ఏవిధమైన వాదోపవాదములు - వివాదాలకు తావివ్వరాదు.

విజ్ఞాన శాస్త్ర సదస్సులో పాల్గొనువారందరికీ ప్రశంసా పత్రము ఇవ్వబడును. మనోవిజ్ఞాన సదస్సుకు హాజరు అగువారికి ఏ విధమైన పారితోషికము, రాక, పోకల ఖర్చులు ఇవ్వబడవు. స్వంత ఖర్చులపై హాజరు కావలెను. మనోవిజ్ఞాన సదస్సుకు హాజరుకు ప్రవేశ రుసుము లేదు. ఉదయం అల్పాహారము, మధ్యాహ్నం భోజన సదుపాయము కలదు. ముందుగా తెలియజేయువారికి డార్మిటరీ సదుపాయము కల్పించబడును. మనో వైజ్ఞానికులలో ఎవరైనా తెలుగు భాషాభిమాని అయి ఉండి, భాషలో ప్రావీణ్యం ఉన్నచో కవి సమ్మేళనములు వంటి కార్యక్రమములలో పాల్గొనవచ్చును. 2వ అంతర్జాతీయ మహాసభలలో మనోవిజ్ఞాన సదస్సు పరిశోధనా పత్రములు సమర్పించు మీ హాజరు సమాచారమును సెల్ : 8374232579 కు వాట్సాప్ ద్వారా తెలుపవలెను. దీని ద్వారా మనోవిజ్ఞాన సదస్సు నందు ఏర్పాట్లు చేయబడును. ఇందులకు ఆఖరు తేదీ : 19-12-2023 లోగా వ్యాసాలను సమర్పించాలని గజల్ శ్రీనివాస్ ఈ సందర్భంగా తెలిపారు. తెలుగు మహాసభల కార్యవర్గంగజల్ శ్రీనివాస్, అధ్యక్షులు, డా. కేశిరాజు రాంపప్రాద్, ముఖ్య సంచాలకులు, డా. వింజరవు జనార్ధనము, ఉప సంచాలకులు, తెలుగు భాషా మనోవిజ్ఞాన సదస్సు, 2వ అంతర్జాతీయ తెలుగు మహాసభలు - 2024, రాజమహేంద్రవరము.

# ఫార్మాసిటీ రద్దు.. టౌన్ షిప్ ఏర్పాటు

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం
- ఎమ్మెల్యే సహకారంతో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు
- డిసిసి జనరల్ సెక్రటరీ ముచ్చర్ల సంపత్

యాచారం మేజర్ న్యూస్ ( డిసెంబర్ 15): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫార్మాసిటీ రద్దు చేయడం హర్షనీయం డిసిసి జనరల్ సెక్రెటరీ ముచ్చర్ల సంపత్ కృాఎతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం అనంతరం ఆయ మాట్లాడుతూ మండల పరిధిలో నకర్త మేడిపల్లి లో రైతుల పోరాట ఫలితంగా ఫార్మాసిటీ రద్దు చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం రైతులను ప్రజలను ఇబ్బందులకు గురిచేసి భూములు గుంజుకొని అనేక ఇబ్బందులు పెట్టిందన్నారు. రైతులను అడ్డం పెట్టుకొని బిఆర్ఎస్ ప్రభుత్వం రియల్ వ్యాపారం చేసిందన్నారు. అటువంటి సమయంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి నాలుగ గ్రామాలకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఫార్మసిటి రద్దవుతుందని రైతులకు భరోసా ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి ఫార్మసిటి రద్దు చేయడంతో హర్ష వ్యక్తం చేశారు. రైతులు మరియు ప్రజలు భారీగా ర్యాలీ నిర్వహించారు. ఇది ప్రజల విజయమని అన్నారు. ఈ కార్యక్రమంలో అచ్చిరెడ్డి. కొండల్ రెడ్డి.కనమోని గణేష్. మధుకర్ రెడ్డి. తాండ్ర మహేష్. కందుకూరి బాలరాజ్. గోదాస్ నరసింహ. జంగయ్య. బండరాజు. మహేష్ .గణేష్. క్రాంతి .ఆరెపల్లి శ్రీశైలం .మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్రవాహనాలను తస్కరించిన ఇద్దరు నిందితులను అరెస్టు చేసిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃద్విచక్రవాహలను తస్కరిస్తున్న ఇద్దరు నిందితులను అరెస్టుచేసి,మూడు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. నికిత పంత్ తెలిపారు. డి.సి.పి. తెలిపిన వివరాల ప్రకారం..... జియాగూడకు చెందిన కొంచం కోటి(29)వాస్తవానికి ఆటోమొబైల్ నేరాలకు పాల్పడే నిందితుడు. హబీబ్‌నగర్‌కు చెందిన టూ వీలర్ మెకానిక్ మహ్మద్ యూసుఫ్(24)లుకల్సి సునాయాసంగా ద్విచక్రవాహనాలను తస్కరించి వాటిని తక్కువ ధరకు అమ్ముతూ విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్నారు. కొంచం కోటి వరంగల్ జిల్లాకు చెందిన వ్యక్తిఅని, ఇతను కూలీ పనికోసం నగరానికివచ్చి నివసిస్తున్నాడు. గతంలో ఇతని మీద 13 క్రిమినల్ కేసులు ఉన్నాయి, ఇతనికి బైక్ మెకానిక్ మహ్మద్ యూసుఫ్‌తో మంచి సాన్నిహిత్యాన్ని పెంచుకుని,ఇద్దరుకల్సి పార్కింగ్ చేసిన ద్విచక్రవాహనాలను చాకచక్యంగా తస్కరిస్తూ తప్పించుకుని తిరుగుతున్నట్లు డి.సి.పి. తెలిపారు. విశ్వాసనీయమైన సమాచారం మేరకు గురువారం ఇద్దరు నిందితులు కింగ్‌కోఠి ప్రాంతంలో చోరి చేసిన ద్విచక్రవాహనాలను అమ్మేందుకు వచ్చినపుడు తమ పోలీసులు వారిద్దరిని పట్టుకుని ,వారివద్దనుంచి ప్రొ రెడ్ కలర్ ఫ్యాషన్ ద్విచక్రవాహనం,బ్లాక్ కలర్ ఫ్యాషన్ ప్రో,యమహా క్రక్స్ రెడ్ కలర్ ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకుని విచారణ నిమిత్తం మాసబ్‌ట్యాంక్ పోలీసులకు వారిద్దరిని అప్పగించినట్లు డి.సి.పి. నికిత పంత్ తెలిపారు. ఈ దాడి కేసులో ఇన్‌స్పెక్టర్ బి. రాజు నాయక్,ఎస్.ఐ.లు సాయి కిరణ్,సిహెచ్. నవీన్‌కుమార్‌తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణుల ఐక్యతకు ప్రతీకగా ఓం నమో విశ్వకర్మనే నమః స్టిక్కర్లు



విజయవాడ, మేజర్ న్యూస్: గొల్లపూడి బీసీ సంక్షేమ భవన్ నందు విశ్వకర్మ కార్పెంటర్స్, శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ప్రచార కమిటీ ల ఆధ్వర్యంలో చేతి వృాఎత్తులకు ఆరాధ్య దైవం అయిన శ్రీ విశ్వకర్మ, పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి చిత్రాలతో ప్రతి ఇంటికి గోడ స్టిక్కర్ల ద్వారా ప్రచారం చేయాలనీ ఓం నమోవిశ్వకర్మ నే నమః అనే మూల మంత్రంతో ఉన్న స్టిక్కర్లు ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ తోలేటి శ్రీకాంత్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ తోలేటి శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి ఇంటికి వెళ్ళి స్టిక్కర్లు అందచేయటం ఎంతో సంతోషం అన్నారు. విశ్వబ్రాహ్మణులు అందరూ ఐక్యతగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రచార కమిటీ కన్వీనర్ కత్తురోజు సతీష్, యర్రోజు సత్యనారాయణ,కే.హనుమంతరావు, తునికిపాటి లక్ష్మణ చారి,భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# యువతి అదృశ్యం

జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్15): యువతి అదృశ్యం అయిన ఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం. బాలాపూర్ మండల్ పహాడీ షరీఫ్ జామ్ జామ్ వాటర్ ఫిల్టర్ సమీపంలో నివసించే నసీన్ ఉనిస్సాకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. శుక్రవారం ఉదయం ఐదు గంటల సమయంలో ఉనిస్సా చిన్న కుమార్తె సనా ఉనిస్సా, వయసు 17 సంవత్సరాలు ఆమె తల్లి డ్యూటీ కి వెళ్ళినప్పుడు ఇంట్లో ఉంది. అయితే అదే రోజు 5:30 గంటలకు ఆమె తమ్ముడు సమీర్ ఆమెకు ఫోన్ చేసి తన చిన్న కూతురు ఇంట్లో కనిపించడం లేదని చెప్పాడు. వెంటనే ఆమె డ్యూటీ ముగించుకొని ఇంటికి వచ్చి చూడగా, ఆమె చిన్న కూతురు ఇంట్లో కనిపించలేదు.